10

# ప్రభువువారి చివరి ప్రేమ లేఖలు

## (2; 3)

క్రొత్త నింబంధన నిండా ఉత్తరాలున్నాయి: క్రొత్త నిబంధనలోని 27 రచనలలో 21 ఆయా స్థానిక సంఘాలకు, వ్యక్తులకు వ్రాసిన పత్రికలున్నాయి. తన ప్రజల పట్ల ప్రభువుకున్న ప్రేమ అక్కరను అవన్నీ వ్యక్తపర్చుతాయి. ఆయన వ్రాసిన చివరి ఉత్తరాలు ప్రకటన గ్రంథంలో కన్పిస్తాయి.[1] చిన్న ఆసియా[2]లోని స్థానిక సంఘాలకు ఆయన వ్రాసిన ఉత్తరాలు 2, 3 అధ్యాయాలలో కన్పిస్తాయి.


ఉత్తరాలు ఈ పుస్తకంలో ఎందుకు చేర్చబడ్డాయో కొందరు ఆశ్చర్యపోయారు. 1వ అధ్యాయంలో క్రీస్తువారి మహిమ దర్శనం చూచిన తరువాత, 4, 5 అధ్యాయాలలో పరలోక మహిమకొరకు మనం సిద్ధమైయున్నాం. దానికి బదులు, సంఘముల దోషమును గూర్చి 2, 3 అధ్యాయాలలో మనం చదువుతాం. ఉత్తరాలు పుస్తకానికి తరువాత చేర్చబడ్డాయని కొందరు అన్నారు, కాని ఆరంభంనుండి అవి ప్రకటనలో భాగమైయున్నట్టు చేతిప్రతుల రుజువు సూచిస్తుంది.

పత్రికలు ఎందుకు చేర్చబడ్డాయి? మొదటి శతాబ్దంలోని క్రైస్తవులకు వాటివలన ప్రయోజనమేమి? నేడు వాటియొక్క విలువ ఏమైయుంది? ఈ పాఠంలో, వీటికిని యింకను యితర ప్రశ్నలకును జవాబులు చెప్పుతూ, ఏడు ఉత్తరాలను వివరముగా చూడ సిద్ధపడతాం.

### ఉద్దేశం వివరించబడింది

ఈ ఉత్తరాలు పలు ఉద్దేశాలను నెరవేర్చుతాయి. మొదటిగా, ఈ గ్రంథాన్ని ప్రయోజనకరమైనదిగా తీర్చి దిద్దుతాయి. ఈ ఉత్తరాలు లేకుండ, 1:3లో వ్రాయబడిన వాటిని “వినువాడును,” “గైకొనువాడును” అనే మాటలకు అంతగా అర్థముండదు, ఎందుకంటె గ్రంథమంతటిలో కలిపి కూడ 2, 3 అధ్యాయాలలో ఉన్నన్ని నేరైన ఆజ్ఞలు లేవు.

రెండవది, మహిమలోని ప్రభువు ప్రత్యక్షతకును 4నుండి 22 అధ్యాయాల్లోని సందేశానికిని ఈ ఉత్తరాలు సమన్వయం చేస్తాయి. సంఘాలకు క్రీస్తు సందేశాలు మూడు విధాల సంబంధం కలిగి ఉంటాయి:




(1) అవి 1వ అధ్యాయంవైపు *తిరిగి* చూస్తాయి. ప్రతి ఉత్తరానికి ఆరంభంలో, క్రీస్తు యొక్క వర్ణన ఉంది. మరియు అది సహజంగా ఆరంభ దర్శనంనుండి తీయబడిందే.[3] (2) యోహానునాటి పరిస్థితుల చుట్టును అవి పారజూస్తాయి. ప్రతి ఉత్తరం యొక్క కేంద్రంలో, ఆ సమయానికి సంబంధించిన ఫీలింగును మనం పొందుతాం. ఎందుకంటె ప్రభువు ప్రతి స్థానిక సంఘానికి – ప్రత్యేకమైన పోటీని తెలిపారు. (3) 4నుండి 22 అధ్యాయాలవరకు గల సందేశంకొరకు అవి ఎదురు చూస్తాయి. ఉత్తరాల ముగింపులు మిగిలిన పుస్తకంలోని చర్చనీయాంశాలకు సంబంధించిన వాగ్దానాలను కలిగియున్నాయి.[4] ఉదాహరణకు, ఎఫెసు సంఘపు ఉత్తరంలో, జీవ వృక్ష ఫలమును తినే వాగ్దానముంది (2:7), ఈ జీవ వృక్షాన్ని గూర్చి చివరి అధ్యాయంలో మనం చదువుతాం (22:2). సార్దీస్‌లో “జయించువారు” “తెల్లని వస్త్రము ధరించుకొంటారని” వాగ్దానం చేయబడ్డారు (3:5); 7వ అధ్యాయంలో, “లెక్కింపజాలని” యొక గొప్ప సమూహము “తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారై ... సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్లయెదుటను నిలువబడిరి” (9 వ.).

అత్యంత ప్రాముఖ్యమైనది, గ్రంథమంతటిపై క్రీస్తు యొక్క ఉద్దేశాన్ని నెరవేర్చడానికి గాను ఈ ఉత్తరాలు అవసరమైయున్నాయి: బాధింపబడుతున్న క్రైస్తవులను ప్రోత్సహించి, యింకను అధికమైన హింసకును ఆయన వారిని సిద్ధపరచగోరారు; అంతములో మేలు విజయం పొందుతుందని ఆయన వారికి అభయమియ్యగోరారు, అంతంలో, మంచి విజయం. ఆయన అది చేయక ముందు ఒక ప్రశ్నకు జవాబు చెప్పాలి: సమీపించుతున్న తుఫానుకొరకు వారు సిద్ధంగా ఉన్నారా? తిరుగుబాటు చేయు అవిధేయులైన ప్రజలను ప్రభువు దీవించలేదు.[5] ప్రభువు సంఘాలకు ప్రోత్సాహాన్ని యివ్వకముందు, ఆయన వారికి పరీక్షపెట్టాలి. అప్పుడు ఆయన వారిని తమ బలమునందు స్థిరపరచి, వారి బలహీనతలను దిద్ది, వారి భయములలో వారిని ఆదరిస్తారు.

ఉత్తరాల యొక్క ప్రాథమిక ఉద్దేశం, తమకు ముందున్న సంఘర్షణ నిమిత్తము స్థానిక సంఘాలను ఆయన సిద్ధపరచవలసియుంది. ఈ ఉత్తరాలను మనం పఠించి ముగించడానికి ముందు, మనం ఎదుర్కొనే ఆత్మ సంబంధమైన యుద్ధాలకొరకు అవి మనకు కూడ సిద్ధపడే సహాయము చేయగలవైయున్నట్టు మనం చూస్తాం.

## విధానం బయటపెట్టబడింది

ఉత్తరాల్లో విధానాన్ని కనుగొనడం కష్టం కాదు. అన్నీ ఒకేవిధంగా ఆరంభమౌతాయి.

వినడాన్ని గూర్చి చివరిలో ఒకే విధమైన మాటలు, "జయించినవారికి" చివరిలో వాగ్దానాలు చేయబడ్డాయి. ఏదియెలాగున్నా, ఈ విధానం యొక్క పూర్తి వివరణ వెంటనే విదితం కాకపోవచ్చు. ఉత్తరాలను పోల్చడానికి ఏడు సంఘాలకు యేసు సందేశం అనే చార్టు సహాయం చేయవచ్చు. దాన్ని జాగ్రత్తగా పరిశీలించు.

కొన్ని మినహాయింపులతో, ప్రతి ఉత్తరానికి ఏడు ముఖ్య భాగాలున్నాయి: (1) శుభ వచనం లేక అభివందన, (2) యేసును గూర్చిన వర్ణన, (3) సంఘమంతటికి మెప్పు, (4) సంఘమంతటికి శిక్ష, (5) హెచ్చరిక మరియు బెదిరింపు, (6) హెచ్చరించు, (7) వాగ్దానం.[6]

ప్రతి ఉత్తరానికి పరిష్కారం ప్రాథమికంగా ఒక్కటే ([ఫలాని పట్టణంలోని] "సంఘపు దూతకు ఈలాగు వ్రాయము"), అలాగే హెచ్చరించడం కూడ ("ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక"). మనం చూచినట్టుగా, రెండు ముఖ్యాంశాలు గ్రంథమంతటితో ముడివేయబడతాయి: ఉత్తరాల్లోని ఎక్కువవాటితో, యేసుని గూర్చిన వర్ణన 1వ అధ్యాయపు దర్శనంనుండి తీయబడింది, మరియు గ్రంథంలోని తరువాత భాగాల్లో వాగ్దానాలు విస్తరింపజేయబడ్డాయి. ఈ విధంగా ఉత్తరాల్లో ప్రధాన వ్యత్యాసాలు (3), (4), (5) భాగాల్లో వస్తాయి. పటంలో, రెండు స్థానిక సంఘాల మీద ప్రత్యేకించి మెప్పే లేనట్టు గమనించు. మరియు రెండు స్థానిక సంఘాలమీద శిక్ష లేదు గనుక హెచ్చరించడమే లేదు. ఈ వ్యత్యాసాలు ప్రాముఖ్యమైనవని మనం చూడబోతాం.

అమరికను గూర్చి ఇంకొక్క ప్రత్యేకమైన లక్షణాన్ని సూచింపవలసి యుంటుంది: మొదటి మూడు ఉత్తరాలలో, వాగ్దానానికి ముందు హెచ్చరిక ఉంది, చివరి నాలుగు ఉత్తరాలలో హెచ్చరిక ముందు వాగ్దానముంది. మనం ముందుగా ప్రస్తావించుకున్నట్టే, ప్రకటనలో ఏడుకు సంబంధించిన విభజనలో నాలుగు ఒక గ్రూపుగాను, మూడు మరొక గ్రూపుగాను చేయబడ్డాయి. కొందరు నమ్మినట్లు, సంబంధం లేని దృశ్యముల గందరగోళం కాదు; అందులో ఒడుదుడుకులు ఏమీ లేవు.

ఏడు ఉత్తరాల పఠనం ద్వారా అత్యధికమైన ఉపకారం పొందగోరినట్టయితే, చార్టుకు తగిన లేఖన భాగాలను చేర్చి నీవు పూర్తి చేయవలసియుంటుంది. ప్రారంభించ సహాయం కోరితే, తరువాత పాఠం యొక్క మెయిన్ హెడ్డింగ్స్ తరువాత ఉన్న రెఫరెన్సులను చూడు: "గుండె జబ్బుతోనున్న సంఘము." "ఎఫెసు" అనే దానిక్రింద ఉన్న పెట్టెల్లో ఈ రెఫరెన్సులు రాయాలి. వచనాలను నీవు కాపీ చేసేటప్పుడు, క్రమంలో ఉన్న మార్పును గమనించు. ఎఫెసు సంఘము యొక్క మెప్పు 2, 3 వచనాలతో ప్రారంభమౌతుంది, కాని 6వ వచనంలో అది పూర్తియౌతుంది. అప్పుడప్పుడు ఈలాటి చిన్న చిన్న వ్యత్యాసాలు కన్పిస్తాయి.

"ఎఫెసు" క్రిందనున్న పెట్టెలను నీవు పూర్తి చేసిన తరువాత, మిగిలిన చార్టు అంతటిని నీయంతట నీవే పూర్తి చేసికోవచ్చు. నీకు యింకా ఎక్కువ సహాయం కావాలనుకుంటే, తుయతైర మీద పాఠం చూడవచ్చు ("యెజెబెలు సభ్యురాలుగా ఉన్న సంఘం"). అమరికను మనస్సులోనికి తెచ్చుకొనునట్లు సహాయపడడానికి గాను, ఆ పాఠంలో ఏడు భాగాల విభజనను కూడ నేను ఉండనిచ్చాను.

## పాయింట్లు పరిశీలింపబడ్డాయి

చార్టును నీవే నింపడంవలన, ఉత్తరాలను వివరంగా చదువక ముందు వాటి పట్ల కొంత అవగాహన నీకు కలుగుతుంది. (యివ్వబడిన జవాబులతో నీవు చెక్ చేసికోవచ్చు.) యేసు సంఘముల మధ్య సంచరిస్తూ వాటిని పరీక్షించుతూ, ముందున్న కష్ట కాలం కొరకు వారిని సిద్ధపర్చుతూ ఉన్న దర్శనంనుండి దృష్టిని తొలుగనీయ్యకు. వారికి ఏ పాఠం అవసరమైయుంటుందని నీ ఆలోచన? Harold Hazelip యిలా అన్నాడు:

> ప్రతి ఉత్తరానికి తనదైన ఒక నోట్ ఉంది – పదునైన లేక చురుకైన ఒక పదమో లేదా అందులోని సందేశమంతా సంక్షిప్తం చేసే ప్రయోగం ఒకటి ఉంటుంది. ఈ వేరైన శృతులను కలిపినట్టయితే, తన సంఘంలోనే నేడు క్రీస్తు కోరే ఏడు మంచి పాయింట్ల వర్ణనను కలిగియుంటాం.[7]

అప్పుడు సంఘాల్లో ప్రతిదానికి Hazelip కీలక పదాలను ప్రతిపాదించాడు: ఎఫెసు సంఘము దాని తొలి ప్రేమకు తిరిగి రావలసినదైయుంది (2:4); స్ముర్న సంఘము శ్రమకు సిద్ధపడవలసియుంది (2:10); పెర్గము సంఘము సత్యము కొరకు నిలువవలసి యుంది (2:14, 15); తుయతైర సంఘమునకు పరిశుద్ధత అవసరమైయుంది (2:20); సార్దీస్ సంఘమునకు అసలైన స్థితి అవసరమైయుంది (3:1); ఫిలదెల్ఫియ సంఘము సువార్త ప్రకటనకు అవకాశాలను సద్వినియోగం చేసికోవలసిందిగా కోరబడింది (3:8ఎ); లవొదికయ సంఘము సమర్పణ లేనిదానిని బట్టి ఖండింపబడింది (3:15).[8] Hazelip యిలా తీర్మానించాడు, “ప్రేమ, శ్రమానుభవం, సత్యము, పరిశుద్ధత, అసలైన స్థితి, సువార్త ప్రకటన, సమర్పణ అనే ఈ ఏడు గుణలక్షణాలను – ఒక సంఘమందు కలుపబడినట్టయితే – దేవుని ప్రజల ఆదర్శ సమాజాన్ని మనం కలిగియుంటాం.”[9]

ఉత్తరాలను మనం చదువుకొంటూ పోతే, నేటి సంఘం కొరకైన ఆచరణతో కూడిన ఉపదేశంచేత మనం ఒప్పించబడతాం. ఆసియాలోని ఏడు సంఘాల ఉత్తరాలలోని పాఠాలు నేడు మనకు అవసరమైయున్నాయి.

## ముగింపు

చిన్న ఆసియాలోని క్రైస్తవుల మార్గంలో సంకట స్థితి వేచియుంది. మనకు కూడ సంకట స్థితి వేచియుంది. వారు అనుభవించిన సంకటమే నేడు ఉండకపోవచ్చు, అయినా అది మన ఆత్మలను పరీక్షిస్తుంది. జీవిత తుఫానుకొరకు ఆది క్రైస్తవులు సిద్ధపడియుండాలని ప్రభువు కోరుతున్నారు; ఆ విధంగా ఆయన వారిని పరీక్షించి వారి బలమును హెచ్చించి లేక పెంచి, వారి బలహీనతలను ఆయన సరిదిద్దారు. తిరుగుబాటు చేసే అవిధేయులైన జనులను ప్రభువు దీవించలేరన్న విషయాన్ని గుర్తుంచుకో.

ఏది వచ్చినా దానికి మనం సిద్ధమైయుండాలని కూడ ప్రభువు కోరుతున్నారు. సిద్ధపాటనేది మూడు విషయముల మీద ఆధారపడియుంటాయి. మన బలము బలహీనతలు అనేవాటిని యథార్థముగా లెక్కించగలిగియుండాలి, బలమైనవాటిని

పెంపొందించుకొనడం, బలహీనతలను సరిదిద్దుకొనడం. నీవు గౌరవించే, నమ్మికయుంచే ఒక వ్యక్తి నిన్ను సరిగా లెక్కించుకునేందుకు సహాయపడమని కోరవచ్చు. అప్పుడు, నీ బలములను పెంపొందించుకొనడానికి, బలహీనతలను దిద్దుకొనడానికి నిన్ను నీవు అర్పించుకోవచ్చు.

మనలో ప్రతి ఒక్కరు తన్ను తాను యిలా ప్రశ్నించుకోవలసియుంటుంది: "నేను జీవిత రణరంగాల కొరకు సిద్ధమైయున్నానా?"; "ఈ యుద్ధాలకొరకు సిద్ధపడడంలో నేనేమి చేయవలసియుంది?"; "అవసరమైన ఏదేని చేయడానికి నేను యిష్టపడుతున్నానా?"[10] వీటిని ఎదుర్కొనడంలో దేవుడు నిన్ను దీవించును గాక!

సూచనలు

[1]డొమిషియన్ ఏలుబడి యొక్క తరువాత భాగం జరుగుతుండగా ప్రకటన వ్రాయబడినట్లు ఈ ప్రతిపాదన ఊహిస్తుంది. [2]ఆనాడు ఉనికిలో ఉన్న ఏడు స్థానిక సంఘాలకు ప్రకటన (ఒరిజినల్) వ్రాయబడిందని నేను నొక్కి చెప్పగోరతాను. "ఏడు సంఘాలు" నిజంగానే ఉనికిలోనున్న ఏడు స్థానిక సంఘాలే గాని "సంఘం యొక్క ఏడు యుగాలు" కావని నేను తిరిగి నొక్కి చెప్పుతాను. [3]దీనికి ఒక్క మినహాయింపు ఉంది: లవొదికయ సంఘము మాత్రమే అధ్యాయం 1 (1:5; 3:14)నుండి అప్పు తెచ్చుకొంది. [4]వాగ్దానాలలో కొన్ని మిగిలిన ప్రకటనతో సంబంధం కలిగియున్న సంగతి విదితమే; యితర సంబంధాలు తక్కువ విదితమైయుంది. ప్రతి ఉత్తరాన్ని మనం చదువుతూ ఉండగా, సంబంధాలలో ఎక్కువ సూచింపబడతాయి. [5]ఉదాహరణగా, యెహోషువ 7:1–26 చూడు. [6]ఈ ఏడు మూల సూత్రాలు వేరే పేర్లతో చెప్పవచ్చు. ఉదాహరణకు: ఆదేశం ("దూతకు ..."), గుణలక్షణం (యేసుని గూర్చిన వివరణ), మెప్పు, శిక్ష, (తప్పయినదాన్ని) దిద్దు, పిలుపు ("ఆత్మ చెప్పిన మాట విను"), సవ్వాలు ("జయించినవారికి"). నా అనుభవంలో, ఒకే అక్షరంలో అన్నీ ప్రారంభం కాకుండా ఉంటే, ఎక్కువ సులభంగా గుర్తుంచుకోవచ్చు. [7]Harold Hazelip, *The Lord Reigns: A Survey of the Book of Revelation* (Abilene, Tex.: Herald of Truth, n.d.), 5. [8]Ibid., 5, 6 (రెఫరెన్సులు చేర్చబడ్డాయి). [9]Ibid., 6. [10]ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించితే, క్రైస్తవేతరులకు – ప్రభువునందు తమ విశ్వాసాన్ని ఒప్పుకొని బాప్తిస్మం పొందమని చెప్పాలి (అపొ. 2:36–38).

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. చేతిప్రతుల సాక్ష్యాధారాన్ని బట్టి, ఏడు ఉత్తరాలు ఎల్లప్పుడు ప్రకటన గ్రంథంలో భాగమై ఉన్నాయా?
2. ఈ పాఠం ప్రకారం, ఉత్తరాలకు ఏ మూడు ఉద్దేశాలు చెప్పబడ్డాయి? ఇంకేయితర ఉద్దేశాలైనా నీవు చెప్పగలవా? ఇంతకు ప్రాథమికమైన ఉద్దేశమేమి?
3. ఉత్తరాలకు "మూడు – మార్గాల ఫోకస్" ఉన్నట్టు ఈ పాఠం తెలిపింది. దాని అర్థమేమి?
4. తమ బలములలో సంఘాలను స్థిరపరచడానికిని, వాటి బలహీనతలలో దిద్దుబాటు చేయడానికిని, భయములలో ప్రభువు వారిని ఆదరించడానికిని కోరుతున్నట్టు ఈ పాఠమంటుంది. ఇతరులకు మనం ఏమి చేయాలని ప్రభువు చెప్పారో దానితో పోల్చుతూ దీన్ని చర్చించు (2 తిమోతి 4:2).

5. ఉత్తరాల్లో ఉన్న ఏడు ప్రథమ సూత్రాలేవి?
6. చార్టును నీవు పూర్తి చేయగలిగావా? వీలైతే నీవు పూర్తి చేసిన చార్టును యితరులు పూర్తి చేసిన చార్టుతో పోల్చి చూడు.
7. ఏడు స్థానిక సంఘాలలో ప్రతిదానిని సంక్షిప్తం చేయడానికి Harold Hazelip ఏ కీలకమైన పదాలను సూచించాడు?
8. నీ బలములను బలహీనతలను కనుగొనడానికి నీవు స్వపరీక్ష చేసికొన్నావా? ఈ అంచనా వేయడంలో నీకు సహాయం కావలెనా?